# ఆత్మ వరములు యిప్పుడు ఇవ్వబడియున్నవా?

**The Gifts of the Spirit are they possessed today?**

## ఆత్మవరములు ఇప్పుడివ్వబడియున్నవా?

**The Gifts of the Spirit are they possessed today?**

మానవాతీత కార్యములు నిర్వహించుటకును, అద్భుతములు చేయుటకును యేసు క్రీస్తు అనుచరులు ఆత్మవరములు ఈ దినములలో కలిగియున్నారా? అని అప్పుడప్పుడు యీ ప్రశ్న వస్తుంది. యిట్టి శక్తులు కలిగియుండుటకు సరియైన సాక్ష్యము లేదు. అయినను యిట్టి అర్హతను అంత తేలికగా తీసివేయలేము. ఏలయనగా యిట్టి నిజమైన దైవశక్తి గౌరవప్రదమైన రీతిలో ప్రదర్శించబడవలసియున్నది. మరియు ఈ పరిశుద్ధాత్మ సిద్ధాంతము మానవ మనస్సులో కలిగిన ఉద్రేకముద్వారా వచ్చినదే అయినచో అది లేఖనానుసారమైనది కాజాలదు. అదీ గాక యిట్టి కార్యములు చూచువానికి హాస్యాస్పదముగాను; ఉదాసీనతగాను, దేవుని వాక్యమునకు విరుద్ధమైనట్టిదగును. ఇట్టి పద్ధతులను బైబిలు అనుసరించుచున్నదని కొందరు తప్పుడుగా భావించుచున్నారు. అపోస్తలుల కాలమునాటి ఆత్మ కార్యములను, నేటి కాలపు ఆత్మ వరములకు ఏ కొంచెము పోలికలులేవు.

ఆత్మ వరములనుగూర్చి, వాటి యీవులనుగూర్చి, వాటి ఉద్దేశ్యము, నైజము, వాటి పరిధిని గూర్చి బైబిలు ఏమి చెప్పుచున్నదో పరిశీలిమచవలసియున్నది. ఇందునుబట్టి నేడు వాటిని కలిగియుండుట ఎట్టిదో పరీక్షింపబడవలెను.

ఆత్మవరములు పొందిన అపోస్తలుల కాలమందే, ఆత్మవరములు కలిగియుండుటను గూర్చి కొందరు తప్పుడు ప్రచారము చేయుదురని ముందుగానే యోచించబడినది. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను, నమ్మక, అయా ఆత్మ ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి అని 1యోహాను 4:1 పొస్తలుడైన యోహాను వ్రాసినాడలా. 2తిమోతి 3:16,17 ప్రకారము ప్రతి లేఖనము దైవావేశమువలన కలిగినది గనుక మానవ ఆలోచనలన్నియు ఈ లేఖనములద్వారానే పరీక్షించబడవలసియున్నది. ఆత్మవరములను పొందుట అనునది మత సిద్ధాంతములను గూర్చియా, లేక సామాన్యమైనట్టిదా అని పరీక్షించుకొనవలసియున్నది. గనుకనే ధర్మశాస్త్రమును, ప్రమాణవాక్యమును విచారించుడి; ఈ వాక్య ప్రకారము వారు బోధించని యెడల వారికి అరుణోదయము కలుగదు అని 8:20లో యెషయా ప్రవక్త ద్వారా దేవుడు మనలను హెచ్చరించుచున్నాడు.

దేవుని ఆత్మకార్యము ఎల్లప్పుడు అర్థవంతమైనట్టివియు, ఉద్దేశ్యపూర్వకమైనట్టివియునై యున్నవి. దేవుని ఆత్మవలన నేను దయ్యములను వెళ్ళగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీయొద్దకు వచ్చియున్నది. (మత్తయి 12:28) అని యేసు చెప్పుచున్నాడు. ఆయన బోధనుబట్టి ఎవడైనను పరిశుద్ధాత్మ కార్యములను చేసినప్పుడు అట్టి వానిని లేకుండగనే వాటిని కలిగియున్నామని చెప్పుట కూడా దైవదూషణగా పరిగణించబడును.

## పెంతెకోస్తు దినమున ఆత్మ కుమ్మరింపు

**The Pentecostal out pouring of the Spirit**

యేసు తాను మృతులలో నుండి పునరుత్థానుడైన పిదప తన శిష్యులకు దర్శనమిచ్చినప్పుడు నా తండ్రి వాగ్దానముచేసినది మీ మీదికి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను (లూకా 24:49). మరియు అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను. (అపొ.కా. 1:8) అని అపొస్తలుళ కార్యముల గ్రంథమందు వ్రాయబడినది. ఈ మాటలు యేసు ఆరోహణుడు కాకమునుపే చెప్పియున్నాడు. సుమారు యేసు ఆరోహణమైన పిదప, పది రోజుల తరువాత పెంతెకోస్తు దినమున వాగ్దానము చేయబడిన యీ శక్తి యెరూషలేములో కూడుకొనిన శిష్యులపై – కంటికి కనబడు విధముగా

దిగివచ్చినది. దీని ఫలితముగా వారందరు పరిశుద్ధాత్మతో నింపబడినవారై, ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి (అపో.కా. 2:4). అచ్చట చేరినవారిలో సుమారు పదిహేను దేశములవారు (జాతులవారు) ఉన్నట్లు వ్రాయబడినది. అయినను ... ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. (అపో.కా. 2:6).

ఆత్మ వరములకు భాషాపరిధి ఎంతమాత్రము అడ్డురాలేదు మరియు 8:13 ప్రకారము వారు అద్భుతములు, సూచక క్రియలు చేయగల శక్తిని పొందిరి మరియు వారు భాషలలో మాటలాడుటకు ప్రవచించుటకు శక్తిని పొందిరి. (19:6). కొందరికి బుద్ధి, జ్ఞానము, విశ్వాసము, స్వస్థపరచువరము అనుగ్రహించబడినది.

## వరముల ఉద్దేశ్యము

**The Purpose of the Gifts**

యేసు పరలోకమునకు ఆరోహణుడగుచు చివరిగా తన శిష్యులకు పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారమియ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోని వారికి బ్స్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి... (మత్తయి 28:18–20) అని ఆజ్ఞాపించినాడు. యేసు తన పరిచర్యకాలములో నేనెవరిని పంపుదునో వానిని చేర్చుకొనువారు నన్ను చేర్చుకొనువాడగును, నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనువాడగును అని (యోహాను 13:20) చెప్పినాడు. యేసు క్రీస్తును లోకమునకు పంపుటలోని దేవుని ఉద్దేశ్యమును లోకమునకు తెలియజేయుటకు అపొస్తలులు ఏకైక ప్రాముఖ్యత గలిగియున్నారు.

దేవుడు మానవునితో ఎప్పుడు మాట్లాడినను ఆ మాట్లాడినది దేవుడేయనియు, మానవునికి ఏ విధముగాను సందేహము కలుగని విధముగా ఒక క్రమమైన పద్ధతినవలంభించేవాడు – మోషేకును మరియు అరణ్యమార్గములో ఇశ్రాయేలీయులకును దేవుడు మానవుని కంటికి కనుపించునట్లు సీనాయి పర్వతముమీద తన్ను తాను బయలుపర్చుకొనినాడు; మరియు తమతో మాట్లాడిన ఆ స్వరము సర్వశక్తిమంతుని యొద్దనుండి వచ్చినదేనని వారికి స్పష్టముగా బుజువుపచబడినది. అయినను వారు దేవుని వ్యతిరేకించారు. (ద్వితి.కా. 4:32–40). మరియు యేసు క్రీస్తుద్వారా దేవుడు మాట్లాడునప్పుడు, ఆయా సందేశములన్నియు యేసు అద్భుతములు, సూచక క్రియలతో ధృడపరచబడి, యేసు పలికిన దేవుని వాక్యము ద్వారా శ్రోతలందరు తమ బాధ్యతలను గుర్తెరిగి ఆచరించెడివారు ఈ సందర్భములోనే యేసు ఎవడును చేయని క్రియలు నేను వారి మధ్య చేయకుండిన యెడల వారికి పాపము లేకపోవును; యిప్పుడైతే వారు నన్నును నా తండ్రిని చూచి ద్వేషించియున్నారు అని (యోహాను 15:24) వివరించుచున్నాడు.

ఈ జీవితమునుగూర్చి, నిరీక్షణను గూర్చి, మరియు ముఖ్యముగా యేసు మృతులలోనుండి లేచెనను దేవుని సందేశమును అవిశ్వాసభరితమైన లోకమునకు అపొస్తలులు అందించవలసిన సమయమాసన్నమైనప్పుడు, వారిమాటలు దేవోక్తులుగా బుజువుపర్చబడవలసి వచ్చినది; అపొస్తలులు పలికిన అధికారపూర్వకమైన యీ మాటలు వారు బోధించినప్పుడు వారి మాటలు మానవాతీతమైన సూచక క్రియలద్వారా బుజువుపర్చబడినవి. ఒకే ఒక దినమున అపొసతలులు బోధవిని మూడువేలమంది విశ్వసించి బాప్తిస్మము పొందగా (అపో.కా. 2:41) అనుదినము అనేకులు సంఘములో చేర్చబడుసంతగా (అపో.కా. 2:47) అపొస్తలుల పరిచర్య దైవసంబంధమైనట్టు బుజువుపర్చబడినది.

నూతనముగా స్థాపించబడి, త్వరితముగా అభివృద్ధిజెందు క్రైస్తవ సంఘమునకు, అధికారయుతమైన నిర్దేశికత్వము, సూచనలు, నాయకత్వములు చాలా అవశ్యకము. క్రీస్తు యెడల దేవుని ఉద్దేశ్యమును వివరించు క్రొత్త నిబంధన లేఖనములు లేనప్పుడు సూచనలు, నాయకత్వములు మొదలైనవి తక్షణావసరములైయున్నవి. ఇప్పటి క్రైస్తవులలో అనేకులు అపొస్తలులకన్నను విధేయులును, కడు బీదలైయున్నారు. క్రీస్తును గూర్చి చాలినంత సాక్ష్యములు పాత నిబంధన లేఖనములలో యున్నవిగాని యేసు శిష్యులకు అధికారయుతమైన బుజువు అవసరమైనది. కనుకనే మోషేయు సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను అని లూకా 24:27 వ్రాయబడినది.

క్రీస్తు మృతులలోనుండి లేచెను అపొస్తలుల బోధనంగీకరించు వెలాదిమందికి ఇట్టి విధమైన బుజువులు, సూచక క్రియలు అవసరమైయున్నవి. అర్థవంతమైన, ఉద్దేశ్యపూర్వకమైన దేవుని ఆత్మకార్యముల మూలమున యిట్టి అవసరతలు తీర్చబడును. యేసు తన శిష్యులతోనున్న కాలమందు – నేను తండ్రిని వేడుకొందును. మీ యొద్దకు ఎల్లప్పుడునుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. ... ఆదరణకర్త అనగా తండ్రి నామమున పంపబోవు పరిశుద్ధాత్మా సమస్తమును మీకు బోధించి నేను మీతో

చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. (యోహాను 14:16,26).

## వరవములెవరికి అనుగ్రహించబడినవి
**To whom the gifts were given**

పరిశుద్ధాత్మ వరములు కేవలము అపొస్తలుల నిమిత్తమే పరిమితము కాలేదు. పెంతెకోస్తు దినమున, ఆత్మశక్తితో బోధించుచు పేతురు మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు ఈ వాగ్దానము మీకును, మీ పిల్లలకును దూరస్తులందరికిని అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచినవారికందరికిని చెందునని వారితో చెప్పెను. (అపొ.కా. 2:38,39) అని చెప్పినాడు.

అపొస్తలుల కాలమందు కూడా విశ్వాసులందరు ఆత్మవరములను కలిగియుండలేదని గ్రహింలసియున్నది, మరియు అపొస్తలులందరిలోను తిమోతి అనువాడు మాత్రమే వరములను యితరులకిచ్చు అధికారమును కలిగియున్నాడు సమరియలో ఫిలిప్పు సువార్త నందించుచుండగా ఫిలిప్పు దేవుని రాజ్యము గూర్చియు యేసు క్రీస్తు నామమునుగూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతనిని నమ్మి పురుషులును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 8:12) అని వ్రాయబడినది. అపొస్తలులు యెరూషలేములో ఈ సంగతులను వినినప్పుడు వారు పేతురు, యోహానులను సమరియకు పంపిరి. మీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థనచేసిరి. అంతకుముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు. వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి. అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి. (అపొ.కా. 8:15–17). ఫిలిప్పుతాను ఆత్మవరములను కలిగియుండియు వాటిని యితరులకు పంచి యివ్వలేని శక్తిహీనుడుగానున్నట్లు ఈ లేఖనములద్వారా కనబడుచున్నది.

ఆత్మవరములు పొందుటకు అపొస్తలులలో ఒకరు చేతులుంచుట ఒకవిధానమని తెలియుచున్నది. (అపొ.కా. 8:18), గాని ఆత్మ వరములు విశ్వాసులందరికి అనుగ్రహింబడలేదని అపొస్తలుల కార్యముల గ్రంథముద్వారా తెలియుచున్నది. ఎవనిమీదనైనను త్వరపడి హస్తనిక్షేపణముచేయుట బుద్ధిహీనతయని పౌలు 1తిమోతి 5:22లో వివరించాడు.

దేవుడు తన ఆత్మద్వారా చేసిన కార్యములకు ఒక నిర్దిష్ట ఉద్దేశ్యము లేకపోలేదు; గనుక ఆత్మవరములు మానవుని సంతోషపరచుటకుగాని, బహిరంగ ప్రదర్శనానికి గాని, కేవలము వినోదముకొరకుగాని కాదు అని గ్రహించవలసియున్నది. నిర్దిష్టమైన కొన్ని ఆత్మవరము సంఘక్షేమాభివృద్ధికి, సంఘలాభము కొరకు మాత్రమేనని పౌలు చూపించుచున్నాడు. ఆరోగ్య విషయములోను, కార్యనిర్వహణ విషయమందును ఆత్మవరములు మానవులందరిలోను సమానముగానే పనిచేసినవి (1కొరింథీ 12) అపొస్తలుల కాలమందలి దేవుని ఆత్మకార్యముయొక్క ముఖ్యోద్దేశ్యము ఈ క్రింది విధముగా వివరించబడినది.

మన మనందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన విజ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు ఆయనే యీలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధిజెందుటకును, పరిచర్యధర్మము జరుగుటకును... (ఎఫెసీ 4:1,13).

స్థిరమైన పద్ధతిలో సంఘము స్థాపించబడి నడిపించబడుటకు, నూతన సంఘములకు సలహాల నిచ్చుటకు అపొస్తలుల కాలమందలి ఆత్మవరములు ఎంతగానో ఉపయోగపడి, వాటి ఉద్దేశ్యమును సఫలపరచినవి.

## పాత నిబంధనయొక్క ప్రవచనముల నెరవేర్పు
**Fulfilment of old Testament Predictions**

క్రైస్తవ విశ్వాసమునుగూర్చి ఏ విషయములోనైనను సువార్తలయందలి ఇశ్రాయేలీయుల విధానములను జ్ఞాపకముంచుకోవలసియున్నది. ఆత్మవరములనుగూర్చిన ప్రస్తుత పరిస్థితి కూడా యిందుకు భిన్నముగా లేదు. ఇశ్రాయేలు యొక్క నిరీక్షణనుగూర్చి మాట్లాడుచు పౌలు అపొ.కా. 28:20లో సువార్తగూర్చి ఉదాహరించినవాడు; మరియు సువార్తయందలి నిరీక్షణ, పాత నిబంధన కాలములో దేవుడు యూదులలో ఘనులైన అబ్రాహాము, దావీదు మొదలగువారితో చేసిన వాగ్దానములను సంపూర్ణముచేయుటలో కూడుకొనియున్నది. (గలతీ. 3:8; అపొ.కా. 13:22,23; 26:6,7). అపొస్తలుల పరిచర్య బోధలయందంతట, వారు పరిశుద్ధాత్మవశులై యేసు క్రీస్తునుగూర్చి సాక్ష్యమిచ్చుచు హెబ్రీయుల లేఖనములనాటంకించి ధృవపరచిరి. అపొస్తలల కార్యము రెండవ అధ్యాయములో వారు క్రీస్తు పునరుత్థానము తదుపరి ఆత్మశక్తిగలిగి ప్రసంగించుచుండగా, అనగా పెంతెకోస్తు దినమున వారు ప్రకటించినప్పుడు జరిగిన సంఘటనలు ఇశ్రాయేలీయుల

చరిత్రకాలమందలి సంఘటనలు ఒకటిగానే యున్నట్లు, ఈ రెండు సంఘటనలకు చాలా సన్నిహిత సంబంధమున్నట్లు చూచెదము.

పస్కా దినమునకు ఏభై దినముల అనంతరము మోషే ధర్మశాస్త్రమునుసరించి పెంతెకోస్తు పండుగ ఆచరించబడినది; మరియు లేవీకాండము 23వ అధ్యాయములో పెంతెకోస్తు దినమునుగూర్చి వ్రాయబడినది. ఇచ్చట ఇశ్రాయేలీయులు కొన్ని అర్పణలనుగూర్చి హెచ్చరించబడిరి; వాటిలో పాపపరిహార్థబలి, సమాధానబలి అనియు ఆ సంవత్సరపు మొదటి పంటద్వారా చేసిన రొట్టెలతో అల్లాడించు అర్పణము వారు ఆచరించవలెనని ఆజ్ఞాపించబడిరి. ప్రతి సంవత్సరము యెరూషలేములో పస్కాను ఆచరించుటకును, దానికి ఏబది దినముల పిదప పెంతెకోస్తు నాచరించుటకును యూదులలోని భక్తులనేకులు ప్రపంచ నలుమూలలనుండి యెరూషలేము చేరుచుండెడివారు.

అపొస్తలుల కార్యము రెండవ అధ్యాయములో వ్రాయబడినట్లు పేతురును, కడమ అపొస్తలులును పునరుత్థానుడైన యేసునుగూర్చి పెంతెకోస్తు దినమున సువార్తనందించినది ఈ యూదులకే. అపొస్తలుల మధ్య కనబడుచున్న ఆత్మ వరములనుబట్టి వారందరు మిక్కిలి ఆశ్చర్యపడుచుండగా పేతురు యోవేలు ప్రవచనమును జ్ఞాపకముచేసినాడు. వారు చూచిన అద్భుతకార్యములన్నియు యోవేలు యిదివరకే ప్రవచించినాడు. కడవరి దినములలో ఆయన సేవకులందరిపైన ఆత్మ కుమ్మరింపబడునని, యిందుమూలముగా ఆయన నామమును విశ్వసించినవారందరికి విడుదల – రక్షణ లభించుటకు మార్గము సరాళముచేయబడినది. (యోవేలు 2:28–32).

ఐగుప్తీయుల చెరనుండి పొందిన విడుదలకు గురుతుగా, పెంతెకోస్తు దినమునకు ఏబది దినములకు ముందుగా పస్కా ఆచరించబడెడిది, మరియు రాబోవు కాలములో మానవులందరికి వారి పాపములనుండి విడుదల లభించుననుటకు కూడా యిది ముందుగురుతుగా నిలిచినది. యేసు – దేవుని గొఱ్ఱెపిల్లయైయుండి, పస్కానుగూర్చి ముందుగా చెప్పబడిన ఉద్దేశ్యమును ఆయన తన్నుతాను స్వయముగా సిలూవలో బలి అర్పించుకొనుటద్వారా సంపూర్ణమైనది, ఆయనకు విధేయులైన విశ్వాసులందరికి ఆయనే పస్కా అయియున్నాడు. 1కొరింథీ. 5:7,8 ఇదే విధముగా పెంతెకోస్తు పండుగకూడా యేసు మరణకాల సంఘటనలలో సన్నిహిత సంబంధము కలిగియున్నది. ప్రథమ ఫలముల అర్పణము సంబంధముకలిగి యున్నది. లేవి.కా. 23:17. యేసు ఆరోహణము పిదప నాటకీయముగా జరిగిన పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చి పేతురు తన సందేశములో వివరించుచు మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెను అని చెప్పెను. అపొ.కా. 2:36.

పునరుత్థానుడైన యేసు సృష్టికి ఆదియైనవాడని తనకుతానే వర్ణించుకొనినాడు ప్రకటన 3:14. మరియు 1 కొరింథీ. 15:20లో అపొస్తలుడైన పౌలు ఆయనను నిద్రించినవారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలోనుండి లేపబడియున్నాడని ఆయనను గూర్చి వర్ణించినాడు. పెంతెకోస్తు దినమున పేతురు మరియు కడమ అపొస్తలులపైన కుమ్మరింపబడిన పరిశుద్ధాత్మకు సర్వశక్తిమంతుడగు దేవుడు సాక్షిగానున్నాడు.

కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మనుగూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది మీరు చూచుచు, వినుచున్న దీనిని కుమ్మరించియున్నాడు. అపొ.కా. 2:33.

## జరుగబోవు వాటినిగూర్చిన వాగ్దానము

**A Promise of things to come**

ప్రథమ ఫలములు అనగా రాబోవు కోతకాలమునకు సూచనయైయున్నది. యూదుల పెంతెకోస్తు పండుగను సృష్టికర్త చేసిన మేలునిమిత్తము కృతజ్ఞతగా జరుపుకొందురు, ఇదిచేసిన కొంతకాలమునకు కోతకాలము వచ్చును, గనుక పెంతెకోస్తు అనునది పరిశుద్ధ ప్రారంభమునకు గురుతుగానున్నది. అయినను రాబోవువాటి సంపూర్ణతకు గురుతులు గలిగి చరించుచున్నవి. ఇదేవిధముగా అపొస్తలుల కాలమందు పరిశుద్ధాత్మశక్తులు సువార్తను విశ్వసించి, అంగీకరించిన వారందరికి సమానముగా అనుగ్రహించబడినది. ఎఫెస్సీ 1:14. దీనిద్వారా మనము నిత్యత్వమునకు వారసులమగుచు, యేసు రెండవ రాకడలో ఆత్మీయ సంపూర్ణశక్తులను అందరము పొందెదము. ఇందునుబట్టి అపొ.కా. 3:9–21లో వ్రాయబడినకార్యము అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన ప్రవక్తలనోట పలికించెను ఇవన్ని స్థిరపడి నెరవేరబడుచున్నవి.

పెంతెకోస్తు దినమునాటి పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఆత్యావశ్యకమును, ప్రథమ ఫలమును, అన్నిటికి కుదుటపడు కాలమువంటిదియునైయున్నది గనుక, పేతురు చెప్పినట్లుగా యోవేలు ప్రవచించినదానికి ఈ సంఘటన సంపూర్ణత, నెరవేర్పునైయున్నది. యోవేలు

ప్రవచనములను యోచించునప్పుడు పరిశుద్ధాత్మ కుమ్మరింపుయొక్క వాగ్దానము తన శత్రువుల బారినుండి ఇశ్రాయేలీయుల విమోచనము, ఉత్తర దిక్కునుండి వచ్చువారిని దూరముగా పారద్రోలుట అనువాటి నెరవేర్పు జరిగిన కాలమునకు సంబంధించినట్టిదని, చెట్టు తన ఫలములనిచ్చు కాలమని, ద్రాక్షచెట్లు అంజూరపు చెట్లు ఫలమిచ్చు కలమని (ఇవి రెండును ఇశ్రాయేలును సూచించుచున్నవి). ప్రవక్తలు చెప్పినట్లు అన్నిటికి కుదుటపడుకాలమని అర్థమగుచున్నది. సీయోను జనులారా, ఉత్సహించి, మీ దేవుడైన యెహోవా యందు సంతోషించుడి; తన నీతినిబట్టి ఆయన తొలకరి వర్షమును మీకనుగ్రహించును, వాన కురిపించి పూర్వమందువలె తొలకరి వర్షమును కడవరి వర్షమును మీకనుగ్రహించును. యోవేలు 2:20 అను ప్రవచనము ఇశ్రాయేలును గూర్చి ప్రవచించినదే.

ఆ తదుపరి దేవుడు సర్వజనులమీద తన ఆత్మను కుమ్మరింతునని వాగ్దానముచేసినాడు. యోవేలు 2:28. మరొకసారి ఆత్మ కుమ్మరింపు నిమిత్తము కూడా వాగ్దానముచేయబడినది. ప్రథమ ఫలము కోతకాలము అనువాటికి యిది పోల్చదగినదిగానున్నది. ఇశ్రాయేలీయులకు అభివృద్ధి కోతకాలము భవిష్యత్తులోనున్నవని యెహెజ్కేలు ద్వారా వ్రాయబడినది. రెండవసారి సంభవించు ఈ ఆత్మ కుమ్మరింపు సర్వజనులకు లభించునని వ్రాయబడినది.

నేను అన్యజనులలోనుండి మిమ్ములను తోడుకొన్ని, ఆయా దేశములలోనుండి సమకూర్చి, మీ స్వదేశములోనికి మిమ్మును రప్పించెదను. మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదునా, మీ విగ్రహములవలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి నా కట్టడలననుసరించువారిని గాను, నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను. నేను మీ పితరులకిచ్చిన దేశములో మీరు నివసించెదరు. మీరు నా జనులైయుందురు. నేను మీ దేవుడనైయుందును. (యెహెజ్కేలు 36:24-28).

## సత్యమునుండి తొలగిపోవుట ముందే చెప్పబడినది
**Departure from the truth foretold**

దేవుని ఆత్మ రెండుసార్లు స్పష్టముగా కుమ్మరించబడినది. ఈ మధ్య కాలములో ఆత్మకార్యములు జరుగలేదు. ఈ కాలము లోకకాలమై చివరికి యూదులు క్రీస్తు సందేశమును తిరస్కరించిరి. వీరు క్రీస్తును మాత్రమేగాక అపొస్తలులు అనేక ఆత్మ సంబంధమైన కార్యములు చేసినప్పటికిని, యూదులు వీరినికూడా తిరస్కరించిరి. అన్యులు యేసు బోధను జ్ఞానహీనమైనదిగా తలంచిరి. వారిలో కొందరు అపొస్తలులు ముందుగా చెప్పినట్లు పునరుత్థానమును విశ్వసించినప్పటికిని, యేసు శిష్యులను లెక్కచేయలేదు. ఇట్టివారు సత్యమునుండి తొలగి అబద్ధ ప్రవక్తలుగాను, తప్పుడు బోధకులుగాను మారి, అనేక పుకార్లను పుట్టించగా, ఆ తప్పుడు మార్గములను అనేకులు అవలంబించిరి. అపొ.కా. 20:29-30; 1తిమోతి 4:1,2; 2తిమోతి 4:3,4; 2పేతురు 2:1,2. ఆ దినములనుండి మీకా ప్రవక్త ప్రవచించినట్లు ఆ శిష్యుల పరిస్థితి, యూదుల పరిస్థితి లోకమందంతట ఒకే విధముగానున్నది.

మీకు దర్శనము కలుగకుండ రాత్రి క్రమ్మును. సోదె చెప్పకుండ మీకు చీకటి కలుగును; ఇట్టి ప్రవక్తలకు సూర్యుడు కనబడకుండ అస్తమించును, పగలు చీకటిపడును. అప్పుడు దీర్ఘదర్శులు సిగ్గునొందుదురు, సోదెగాండ్రు తెల్లబోవుదురు; దేవుడు తనకు ప్రత్యుత్తరమియ్యకుండుట చూచి నోరు మూసికొందురు. మీకా 3:6,7.

## ఆత్మవరములు వెనుకకు తీసికొనబడినవి
**Gifts of the spirit withdrawn**

ఈ ఆత్మవరములు మరల వెనుకకు తిరిగి తీసుకొనబడునని ప్రవక్తలు, పేతురు చెప్పుట మాత్రమేగాక, అపొస్తలుడైన పౌలు స్పష్టముగా చెప్పియున్నాడు. వివిధ రకములైన ఆత్మవరముల ప్రాముఖ్యత, వాటి పనులు పౌలు కొరింథీలోని విశ్వాసులకు వివరించి, 1కొరింథీ 12లో యిట్టి వరములు పొందినవాడు దేవునితో అంగీకరింపబడనవసరములేదని చెప్పినాడు. మానవుడు ఆత్మవరములలో దేనినైనను పొందుట సాధ్యమేగాని, అట్టివాడు మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై, వ్యర్థుడగునని పౌలు చెప్పినాడు. 1కొరింథీ. 13:1,2.

దేవునిచే మనము అంగీకరించబడుటకు మనము దేవుని వాక్యము మూలముగా జన్మించి ప్రేమగలిగి చర్చించుచు క్రీస్తును గూర్చిన జ్ఞానముతో సత్యమునందు ఆనందించవలసియున్నది. అట్టి ప్రేమ ఎన్నడు నిరర్థకముకానేరదు. మరియు ఆత్మ వరములు కనబడకపోవునేమోగాని ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకమగును;

భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకముగును; 1కొరింథీ. 13:8.

క్రైస్తవ నాయకుల కాలమందును, ఆత్మవరములు పొందిన అపొస్తలుల కాలమందును దైవిక సత్యముయొక్క పవిత్రతనుండి తొలగిపోవు ఉద్దేశ్యము అనేకులలో కనుపించినది; ఈ విషయము సువార్తలో బయలుపర్చబడినది. ముందుగానే ప్రవచింపబడినది; ఈ విషయము సువార్తలో బయలుపర్చబడినది. ముందుగా విస్మరించక, క్రైస్తవ విశ్వాసము క్షీణించినది.

ఆత్మావేశము వలన వ్రాయబడిన లేఖనములు యింకనూ నిలచియేయున్నవి. ఇప్పుడు యేసు పరిచర్యనుబట్టి అవి సంపూర్ణముచేయబడినవి. ఇవిగాక అపొస్తలుల పరిచర్యద్వారా, ప్రవక్తల ప్రవచనములద్వారా, చివరికి ఆరోహణుడైన క్రీస్తు సందేశములద్వారాను, ప్రకటన గ్రంథరచనలద్వారాను లేఖనములు సంపూర్ణము చేయబడినవి. పాత, క్రొత్త నిబంధనల యందలి లేఖనములన్నియు, వాటిని చదువువారికి సరియైన నడిపింపును, సూచనలను దయచేయుటకు ఆత్మవరములు గలిగి బోధకులను గ్రహించుచున్నవి. ఆ పిదప ఆదికాలపు క్రైస్తవ యుగమందు దేవుడు సువార్తలద్వారా ఆయన చూపించిన రక్షణను ఆత్మీయ బోధకులను, వీరు ప్రజలకు తెలియబరచు మధ్యవర్తులును, పాత్రలవంటివారునైయున్నారు. మరియు ఆనాటి ఆదికలము (అపొస్తలుల కాలము) నుండి నేటి దినమువరకు ఈ రక్షణ మార్గమును మనకు తెలియజేయునది ఏమనగా వాక్యము దేవునిచే వ్రాయబడెను. క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీవెరుగుదువు గనుక నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటి యందు నిలకడగా యుండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది. 2తిమోతి 3:14–17.

## ప్రస్తుత దినములలో కావలసినది

**Present day claims**

దైవలేఖనముల యందలి కార్యములకు మరింత ఉపయుక్తమగు వాటిని మానవుడు తన మేధాశక్తిని బట్టి చేయలేడు. అపొస్తలుల కాలమందు ఆత్మకార్యములు చేసిన పరిచర్యద్వారా సంఘాభివృద్ధి జరిగి, రక్షణను పొందుటకైన సూచనలు లభించినవనుట నిర్వివాదాంశము. గాని నేటి కాలమందు ఆత్మ వరములనపేక్షించు వారి కార్యములు, పరిచర్య యిందుకు భిన్నముగానున్నవి. మానసిక సిద్ధాంతము (హిప్నాటిజమ్) ద్వారా నేడు కొందరు కొన్ని రకముల రోగములను బాగుచేయుచున్నారు, గనుక వైద్యుడవసరములేకుండ నేడు సంఘములో జరుగు స్వస్థతలు పరిశుద్ధాత్మశక్తికి నిదర్శనము కావు. నేటి కాలములో కొందరు క్రైస్తవులు చేయుచున్న స్వస్థత విధానములు, తమకు తాముగా నిర్వహించితిమని చెప్పుకొనుచున్న కొన్ని అద్భుత కార్యములు – లేఖనములలో వ్రాయబడిన అద్భుతకార్యములకు పూర్తి విరుద్ధముగానున్నవి. అపొస్తలుల కాలములో విశ్వాసులవెంబడి జరిగిన సూచక క్రియలకు అద్భుతములకు పూర్తి విరుద్ధముగానున్నవి.

ఉదాహరణకు పెంతెకొస్తు దినమున జరిగిన ఆత్మకార్యమునకు సరిపడునట్టి ఆత్మకార్యమును స్వయముగా చూచినట్లు ఎవ్వడును చెప్పుకొనుటలేదు. పెంతెకొస్తు దినము ఆత్మ గొప్ప శబ్దముతో దిగి అగ్ని నాలుకవలె విడిపోయి, మేడ గదిలోని శిష్యులందరి శిరస్సులపై దిగగా, శిష్యులు అచట జేరిన అనేక దేశములవారి అర్థమగునట్టి వివిధ భాషలలో మాట్లాడిరి, గాని నేడు ఆ విధముగా జరిగినట్టు ఎచటనూ వినబడదు. కేవలము చిన్న అబద్ధము చెప్పినందున అననీయ సప్పీరాలు మరణించిరి గాని నేటి కాలములో అట్టి మరణము ఎవ్వరు పొందినట్లు వార్తలులేవు. మరియు పేతురు యోహానులు శృంగారమును దేవాలయపు ద్వారమునొద్దనున్న కుంటివాడై సుమారు నలువది సంవత్సరములనుండి భిక్షమెత్తుకొని జీవించుచున్న ఒకనిని కేవలము యేసు నామమున ఆజ్ఞాపించి, వానిని స్వస్థపరచిన సంఘటనల వంటివి నేటి కాలములో ఎచటనూ జరుగుటలేదు. అపొ.కా. 3:1–6; 5:1–15.

నేటి మన కాలములో కారాగార తలుపులు అద్భుత రీతిలో తెరువబడుట లేదుగాని అపొస్తలుల కాలములో యిది కనీసము మూడసార్లు సంభవించినట్లు లేఖనములలో చూచుచున్నాము. అపొ.కా. 5:19–23; 12:5–10; 16:26. దొర్కా విషయములో పేతురు జరిగించిన అద్భుతము వంటిది, అనగా చనిపోయినవారిని బ్రతికించుట యను అద్భుతకార్యము ఆత్మశక్తిద్వారా విషసర్పమునుండి రక్షణ లభించినది అపొ.కా. 28:3–6. పాముకాటు విషయమునుండి రక్షింపబడు నిమిత్తము ఆత్మ శక్తి నపేక్షించువాడు నిజముగా అతిధైర్యశాలియని చెప్పవచ్చును. ఇవన్నియు మార్కు 16:18లో యేసు చేసిన వాగ్దానములకు సంపూర్ణ నెరవేర్పు అయియున్నది.

అపొస్తలుల కాలమందు జరిగిన శక్తివంతమైన, నిజమైన ఆత్మకార్యములు నేటి

కాలమందు జరుగు అద్భుతములు, ఆత్మవరములే ఇవి. జరుగుకార్యములకు పూర్తి విరుద్ధముగానున్నవి. ఈ విషయమును కాదనువాడు లేడు. గనుక యిట్టి కార్యములు మోసపూరితములై, లేఖనములలో వ్రాయబడినట్టి శక్తివంతమైన మరియు ఉద్దేశ్యపూర్వకమైన ఆత్మశక్తి అధికారయుతమైన ఆత్మశక్తిని వెక్కిరింతలపాలు చేసినట్లు అగును, హేళనచేసినట్లగును గదా!

అపొస్తలుల కాలములో ఆత్మవరములను ఎవరు ఎప్పుడు పొందినను అతనిలో ఆత్మప్రత్యక్షత అందరికి స్పష్టముగా గోచరించి, అతనిలో నివసించు ఆత్మనుగూర్చి విభేదముగాని, అనుమానముగాని కలిగెడిది కాదు. పరిశుద్ధాత్మ కార్యములద్వారా అద్భుతములు జరిగినప్పుడు అవి అందరూ చూచి అవి మానవాతీతకార్యములని భావించి ఆశ్చర్యపడిరి, గనుకనే దేవుని హస్తకృత్యములగు ఈ అద్భుతములను ఏ ఒక్కరును వ్యతిరేకించలేకపోయిరి. అందుచేతనే అపో.కా. 3, పేతురు యోహానులు కుంటివానిని స్వస్థపరచినప్పుడు అధికారులు, పెద్దలు, శిష్యులు, ప్రజలకు బోధించిన దానినిగూర్చి చింతించి, తమ పాపములనొప్పుకొనుటకిష్టపడక ఈ మనుష్యులను మనమేమి చేయుదము? అని తమలో తాము వ్యథచెందిరి. వారిచేత ప్రసిద్ధమైన సూచక క్రియ చేయబడియున్నదని యెరూషలేములో కాపురమున్న వారికందరికి స్పష్టమే. అది జరుగలేదని చెప్పజాలము. అపో.కా. 4:16.

గనుక అపొస్తలుల కాలమందు జరిగిన అద్భుతములకు, నేటికాలమందు అచ్చటచ్చట జరుగుచున్నవని చెప్పుకొనుచున్న అద్భుతములకు ఎట్టి విధమైన పోలికలు, సంబంధములు లేవు; మరియు అట్టి సంఘటనలు అంధకారయుతమును పిచ్చి భ్రమలతో కూడినవిగా భావించవలయును.

## భాషలతో మాట్లాడుట

**Speaking with Tongues**

ఇదే విధముగా ఆత్మవరములనుబట్టి మాట్లాడుచున్న భాషలు క్రొత్త నిబంధనలో వర్ణించబడినట్లు సంభవించుచున్నవా? అని ప్రశ్నించుకొనవలసివచ్చుచున్నది. అనాలోచితమైన, అర్థరహితమైన మాటలు పలుకువారు నిజముగా నిగ్రహము తప్పినవారై, క్రైస్తవ ధర్మమునకు విరోధముగా తమలో తాము ఉప్పొంగి శరీరావేశముతో ఉద్రేకముగా మాట్లాడువారైయున్నారు. భాషలతో మాట్లాడువారున్నప్పుడు – ఆ భాషల అర్థము చెప్పువారుకూడా ఉండుట అవసరమని 1కొరింథీ. 14:27, 28లో వ్రాయబడినది. భాషలు మాట్లాడువారు తాము పలికినది సందర్భ సహితమును, స్పష్టమైనదియు, అర్థవంతమై, దాని భావము తెలుపగలిగి, సంఘక్షేమాభివృద్ధిని కలుగజేయవలయును. 1కొరింథీ. 14:5.

భాషలతో మాట్లాడువారిని అపొస్తలులు విస్మరించలేదు, చులకన చేయలేదుగాని ఆ భాషకు అర్థముచెప్పనియెడల వానికంటె ప్రవచించువాడే శ్రేష్ఠుడని వ్రాయబడినది 1కొరింథీ. 14:5. ఆ పిదప అద్భుతములు, స్వస్థతా వరములకన్న భాషలు మాట్లాడు వరము చిన్నదిగా ఎంచబడినది 1కొరింథీ. 12:28. అద్భుతములు చేయుట, స్వస్థపరచుట, భాషలు మాట్లాడుట అనునవి మనకంటికి కనిపించు ఆత్మవరములే అయినను అపొస్తలుల కాలమందు కోరబడినట్టి కృపావరములలో శ్రేష్ఠమైన వాటిని అపేక్షించవలసియున్నది.

మనము ఆత్మవరముల నపేక్షించునప్పుడు సంఘ క్షేమాభివృద్ధికి ఉపయుక్తమైన శ్రేష్ఠమైన వాటికిని మాత్రమే, సంపూర్ణముగా అపేక్షించవలయును; అయినను ఆత్మఫలముల నపేక్షించువారు అపొస్తలులు, ప్రవక్తలు, బోధకులు చెప్పినట్లు శ్రేష్ఠమైన వరములనపేక్షించక, ఆత్మ పూరితమైన దేవుని వాక్యమునకు విరుద్ధముగా త్రిత్వసిద్ధాంతము, ఆత్మయొక్క నిత్యత్వము అను స్వల్ప విషయములను బోధించుటకై ఆత్మవరములనపేక్షించుచున్నారు.

## దేవుని ఆత్మ

**The Spirit of God**

దేవుని ఆత్మయే – దేవుని శక్తియని, ఆశక్తిద్వారా సమస్తమును సృజించబడి, తమ మనుగడ సాగించుచున్నవని లేఖనములు విదశపరచుచున్నవి. గనుక లేఖనములందు దేవుని ఆత్మజలములపై అల్లాడుచుండెను అని ఆది.కా. 1:2లో వ్రాయబడినది. ఈ విధముగా దేవుని ఆత్మ సృష్టికార్యక్రమములోనుండి, మానవ నిర్మాణకార్యమందున్నాడు. దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి, వాని నాసికారంధ్రములో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. ఆది.కా. 2:7.

నరుడు సృజింపబడుట యథార్థము, మరియు ఈ విధముగా భద్రపరచబడిన దేవుని ఆత్మ యింకనూ బలముగా పనిచేయునని యోబు మాటలనుబట్టి తెలియుచున్నది. ఆయన తన మనస్సు తన మీదనే ఉంచుకొనినయెడల, తన శ్వాసనిశ్వాసములను తన యొద్దకు తిరిగి తీసికొనినయెడల శరీరులందరు ఏకముగా నశించెదరు, నరులు మరల

ధూళియైపోవుదురు యోబు 34:14,15.

అపొస్తలుల కాలమందు ఆత్మ వరములననుగ్రహించుటలో పనిచేసిన పరిశుద్ధాత్మ, అదేవిధమైన సృజించు ఆత్మను కలిగియున్నట్లు లేఖనములు బయలుపర్చుచున్నవి మరియు దేవుని హస్తము స్పష్టముగా కనుపించు కార్యములను సంపూర్ణము చేయుటకై పయనించుచున్నదని అర్థమగుచున్నది. లేఖనములలో పరిశుద్ధత అనుమాట ప్రత్యేకము విడిగానుంచబడినది, సర్వశక్తిమంతుని కార్యలన్నిటికి ఒక ఉదాహరణ అని భావము. ఈ పరిశుద్ధత అనునది యేసు ఒక కన్యయైన మరియకు జన్మించుట ద్వారాను, అద్భుతమును నిర్వహించుట ద్వారాను, ఆత్మవరములు పనిచేయుట ద్వారాను సంక్రమించినది. మరియు యివన్నియు లేఖనములలో పరిశుద్ధాత్మ కార్యముల ఉదాహరణగా నిలిచియున్నవి. లూకా 1:35; అపొ.కా. 10:38; 8:17-19.

సృష్టికార్యములోని దేవుని ఆత్మ మరియు నరుడుజీవించుట అనునవి నిత్యత్వమును స్వతంత్రించుకొనుటకు సంబంధించినవి కావని ఇదివరలో వ్రాయబడిన యోబు మాటలను బట్టి తెలియుచున్నవి. దేవుడు జ్ఞానముతో తన ఆత్మను, శ్వాసవాయువును రెండింటిని కలిపి వెనుకకు తీకొనినంతవరకు మానవుడు జీవించును; పాపాలైన మానవాళికి మరణము శాసించువరకు మానవుడు నశించునని ఆది.కా. 3:19లో వ్రాయబడినది. ...నేలనుండి నీవు తీయబడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను. ఆది.కా. 3:19.

అనగా దేవుని ఆత్మ శక్తిని బట్టి స్వాభావిక మానవుడు మరణము ద్వారా భౌతికముగా విడిపోవుచున్నాడు. అయితే మానవుడు దేవుని వాక్యముద్వారా ప్రకాశింపబడి విధేయుడైనప్పుడు అతని విశ్వాస విధేయతల ఫలితముగా అతడు పరిశుద్ధాత్మ బోధలకు బద్ధుడగును. అపొస్తలులు, ప్రవక్తల ఆత్మావేశరచనలద్వారా దేవుడు పరిశుద్ధాత్మ మూలమున తన జ్ఞానమును ఉద్దేశ్యమును మానవులకు తెలియునట్లు చేసియున్నాడు, మరియు ఆ లేఖనముల జ్ఞానము, వాటిని విశ్వసించుటద్వారా, పరిశుద్ధాత్మ సూచనలు - మానవుని మనస్సును అదుపుచేయుచున్నవి. బాప్తిస్మముపొంది, సువార్తను విశ్వసించినవాని విషయములో దేవుని ఆత్మ పనిచేయు విధానమునుగూర్చి పౌలు చెప్పినది ఇదియే.

కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసునందున్నవారికి ఏశిక్ష విధియు లేదు, ... శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు, ... ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడుకాదు. రోమా 8:1,3,9.

## క్రీస్తు ఆత్మ

**The Spirit of Christ**

బాప్తిస్మము పొందిన విశ్వాసులు క్రీస్తును ధరించుకొని - గలతీ 3:27 ఆయన శరీరమందలి అవయవములైయున్నారు. ఎఫెసీ. 5:30.

ఈ విధముగా మనము జీవించుచు క్రీస్తు ఆజ్ఞలకు విధేయులైనప్పుడు వారు క్రీస్తును పోలి, ఆయన సారూప్యముగలవారవుదురు. రోమా 8:29. అట్టి వానిలో దేవుని ఆత్మ ఉన్నత స్థాయిలో నివాసముండును. అతనికి లభించు ఈ ఆత్మకు అతని జన్మవిధానముతోగాని, అతని వద్దగల పరిశుద్ధాత్మ శక్తితోగాని నిమిత్తము లేదు, తండ్రి చిత్తమునకు అతడు, పరిశుద్ధాత్మ బయలుపరచిన విధానములో విధేయుడగుటయే అతనికి లభించు దేవుని ఆత్మస్థాయివుమడును. ఇట్టి వారు ఆత్మానుసారమైన మనస్సుగలవారై రోమా 8:6 క్రీస్తు ఆత్మలో పాలిభాగస్తులయ్యెదరు.

లేఖనములనుబట్టి క్రీస్తు ఆత్మను పొందిన వానికి ఫలితము ఒక బహుమానము రూపములోగాని, పరిశుద్ధాత్మ నివాసముండుట ద్వారాగాని వుండును. బాప్తిస్మము పొందినవాడు క్రీస్తు ఆత్మను పొందిన ఫలితముగా అతని బాహ్యక్రియలను చేయుచు, దేవుని ఆత్మవాక్యములను బోధించుచు పరిచర్యసాగించును. క్రీస్తుకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి అని పౌలు ఫిలిప్పీ 2:5 చెప్పుచు, స్వకీయ రక్షణ నిమిత్తము భయపడుచు, వణకుచూ పనిచేయవలయునని బోధించుచున్నాడు. మరియు మనలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడేయని పౌలు హెచ్చరించుచున్నాడు ఫిలిప్పీ 2:12,13. ఇదేవిధముగా పౌలు కొలస్సయులకు వ్రాయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి అని కొల. 3:16 అని చెప్పినాడు. సత్యమందు వారిని ప్రతిష్ఠచేయుము, నీవాక్యమే సత్యము యోహాను 17:17 అని యేసు, తండ్రిని ప్రార్థించినాడు. మరియు పౌలు ఎఫెసులోని విశ్వాసులయొద్ద సెలవు తీసికొనుచు ఇప్పుడు దేవునికిని ఆయన

కృపావాక్యమునకును మిమ్మును అప్పగించుచున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగజేయును; పరిశుద్ధపరచబడిన వారందరిలో స్వాస్థ్యమునుగ్రహించుటకు శక్తిమంతుడు అపొ.కా. 20:32 అని వివరించినాడు.

## భావికాలపు సూచన

**The Future Prospect**

ఈ విధముగా దేవుని ఆత్మ, దేవునిచే అనుగ్రహింపబడిన లేఖనములు సమానమైనప్పుడు, దేవుని ఆత్మ సువార్తను విశ్వసించువాడు ఆత్మఫలములను ఫలించునట్లుగా అతని మనస్సును స్వాధీనముచేయును గలతీ. 5:22-26. క్రీస్తు రెండవ రాకడలో దేవుడు – ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవమునిచ్చును రోమా 2:5-7 అను వాక్యము మనకు సువార్తలయందలి ఒక వాగ్దానమైయున్నది. ఇట్టి స్వస్థ్యము ఆత్మఫలములను సంపూర్ణముగా పొంది అనుభవమునకు వారసులనుగా చేయును. రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన పిదప, అతని సైజమునుబట్టి, నరుడు ఆత్మఫలములను పొందును హెబ్రీ. 6:5-7, మరియు యేసు క్రీస్తు ఈ లోకమందు స్థాపించు రాజ్యములో మొదటిగా వాగ్దానమునుబట్టి పంటను కోయుచు, ఈ లోకవారసులకు ఆత్మఫలములను ఉపయోగించి దీవెనలు, స్వస్థత అందించుటకు సువార్తను విశ్వసించి, దానికి విధేయులగలవారికి ఆ రాజ్యములో చేరు అర్హతలభించును.

గ్రుడ్డివారి కన్నులు తెరువబడును, చెవిటివారి చెవులు విప్పబడును. కుంటివాడు దుప్పివలె గంతులు వేయును, మూగవాని నాలుక పాడును, అరణ్యములో నీళ్ళు ఉబుకును, అడవిలో కాలువలు పారును. యెషయా 35:5,6 అను వాక్యభావమిదియే.

ఆత్మపూర్ణమైన దేవుని మాటలు – మానవుని అర్థరహితమైన రూఢికాని మాటలకు వ్యతిరేకములగు ప్రస్తుత పరిస్థితిని చూపించుటకే ఈ పుస్తకము నిర్దేశింపబడినది. ఈ భయంకర దినాలలో మనము విశ్వసించి ముందుకు సాగగలిగినట్టిది మానవ ఆలోచనలనుబట్టి కాదుగాని, లేఖనములలో కలిగిన, సర్వశక్తిమంతుని నిత్యమైన, మార్పులేని మాటలనుబట్టి మాత్రమే ఎట్టి అనుమానము, సందేహమునులేక, సత్యవాక్యములో నిగూఢమైయున్న ఆయన ఆత్మకార్యములను గూర్చి దేవుడు స్వయముగా ప్రకటించిన వాటిని విశ్వసించుటయే; జ్ఞానమని యెంచబడును.

* * * *

**ఇతర కరపత్రములకొరకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:**
**క్రిస్టడెల్ఫియన్స్**
**జి.పి.ఓ. బాక్స్ - 159,**
**హైదరాబాదు (ఆ.ప్ర.) 500 001, ఇండియా.**